ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM


# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం, జులై 17, 2026


## రాకెట్‌ల మోదీ సార్ లెటర్.. స్కైరూట్ పోరగాళ్ల నెక్స్ట్ లెవెల్ ప్లాన్!



స్కైరూట్ టీమ్ తయారు చేసిన ఈ 'విక్రమ్-1' రాకెట్ ముచ్చట.. ఇప్పుడు గల్లీ నుంచి ఢిల్లీ దాకా, ఢిల్లీ నుంచి అంతరిక్షం వరకు హల్ చల్ చేస్తుంది!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17:** మన హైదరాబాద్ స్పేస్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' త్వరలో 'విక్రమ్-1' రాకెట్‌ను నింగిలోకి వదులుతుంది. 'మిషన్ ఆగమన్' పేరుతో చేస్తున్న ఈ ప్రయోగంలో ఒక కిర్రాక్ ముచ్చట దాగుంది. సాక్షాత్తు మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన స్వహస్తాలతో "వందేమాతరం" అని వ్రాసిన ఒక పోస్ట్‌కార్డ్‌ను ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపుతున్నారు. మోదీ సారు లేఖతో పాటు ఇస్రో చైర్మన్లు, మన దేశ వ్యోమగాములు, స్పేస్ సైంటిస్టులు రాసిన వందలాది లేఖలను కూడా ఈ రాకెట్ మోసుకెళ్లనుంది. ఇంతేనా అనుకుంటే అసలు సీన్ ఇంకోటుంది.. మన దేశ గర్వకారణమైన ముగ్గురు గొప్ప సైంటిస్టులు--- సర్వ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం గార్ల మైక్రో-ఆర్ట్ శిల్పాలను కూడా స్పేస్‌లోకి పంపుతున్నారు. ఈ చిన్న సైజ్ శిల్పాలను ఫేమస్ మైక్రో ఆర్టిస్ట్ అజయ్ కుమార్ మట్టెవాడ 18 క్యారెట్ల ప్యూర్ బంగారంతో డిజైన్ చేసిండు. పూర్తిగ కార్బన్ ఫైబర్ బాడీ, త్రీడీ ప్రింటెడ్ లిక్విడ్ ఇంజన్‌లతో మన



ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్.. నగదు రహిత వైద్య సేవల ప్రారంభం..

2



తొలి హైడ్రోజన్ రైలు.. ప్రారంభించిన ప్రధాని మోదీ

2



వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు.. రాజ్‌నాథ్ నివాసంలో మంత్రుల భేటీ


2




అమ్మాయి ప్యాకేజీ 11 లక్షలు.. మొగుడి జీతం కోటి రూపాయలు కావాలె..! తిక్క కుదిర్చి లిస్ట్ లోంచి తీసేసిన మ్యాచ్ మేకర్!...

3

# యువసంగ్రామ సభలో రచ్చ లేపుతం..




- రేవంత్‌రెడ్డికి పట్టిన దయ్యాన్ని వదలగొడతం..!
- రేపు సరూర్‌నగర్ స్టేడియంల 'నిరుద్యోగ సమర భేరి'
- అంబర్‌పేట నుంచి 600 బైక్‌లపై 1200 మంది యూత్ ర్యాలీ
- బీఆర్ఎస్ యువనేత కాలేరు మణికాంత్ ఖతర్నాక్ స్కెచ్.!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 17:** "ఎన్నికల ముందు గద్దెనెక్కడానికి 'యూత్ డిక్లరేషన్' అని పెద్ద పెద్ద ముచ్చట్లు చెప్పింద్రు.. తీరా కుర్చీ దక్కినాక నిరుద్యోగులను నట్టేట ముంచింద్రు!" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ యువసేన నిప్పులు చెరుగుతోంది. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన హస్తం సర్కార్‌ను గల్లా పట్టి నిలదీసేందుకు గులాబీ దళం 'యువ సంగ్రామ సభ'కు సై అన్నది. రేపు (శనివారం) హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం వేదికగా నిరుద్యోగుల గొంతుకై నినదించేందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరుద్యోగ సబ్బండ వర్గాలను ఏకం చేస్తున్నారు.

### ముచ్చటొక్కటి.. నడిచిందింకొకటి! రెండు లక్షల కొలువులేవి భాయ్?

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. నెలకు భృతి ఇస్తామన్నారు.. కానీ ఇప్పటివరకు ఊసే లేదు.! నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ తీరును ఎండగట్టడమే ఈ సభ ప్రధాన అజెండా. కాంగ్రెస్ సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని బారికేడ్లు పెట్టినా అస్సలు తగ్గేదేలే అంటూ ఉప్పెనలా తరలివచ్చి సరూర్‌నగర్ స్టేడియాన్ని ముట్టడిస్తామని యువత నినదిస్తోంది.

### అంబర్‌పేట నుంచి 600 బైకులు.. 1200 మంది యూత్.. దూమ్ ధామ్ ర్యాలీ!

అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ యువ నాయకుడు కాలేరు మణికాంత్ ఆధ్వర్యంలో రేపు ఉదయం ఖతర్నాక్ ప్లాన్ రెడీ అయింది. నియోజకవర్గం నుంచి నిరుద్యోగ యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా, భారీ ఎత్తున తరలివచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.టైమింగ్స్: రేపు శనివారం ఉదయం ఖచ్చితంగా 9.30.. స్టార్టింగ్ పాయింట్: అంబర్‌పేట మున్సిపల్ స్టేడియం..రూట్ మ్యాప్: అంబర్‌పేట టు ఎల్బీనగర్ వరకు భారీ బైక్ ర్యాలీ.

### సర్కార్ గుండెల్లో రైళ్లు పరిగెత్తాల్సిందే:



ఈ సందర్భంగా కాలేరు మణికాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని, రేపటి సభ నిరుద్యోగుల ఆక్రందనలను, విద్యార్థుల ఆవేదనను వినిపించే శంఖారావమని స్పష్టం చేశారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, హక్కుల కోసం యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**- కాలేరు మణికాంత్, నియోజకవర్గం బీఆర్ఎస్ యువ లీడర్**






# ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ..

### 'ధరణి'పై దర్యాప్తునకు 'సిట్' ఏర్పాటు
### ధరణి పంచాయితీ షురూ:
### రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17:** అరేయ్ భాయ్... సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన కేబినెట్ మీటింగ్ ఖతమైంది. అందరూ ఎప్పటినుంచో లొల్లికి ఒక క్లారిటీ వచ్చేసింది. , పొలిటిషియన్లు ఫుల్ ఇంట్రెస్ట్‌తో పబ్లిక్ టైంలో చూస్తున్న కేబినెట్ గట్టి నిర్ణయాలే తీసుకుంది.గత బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో భూముల లెక్కల కోసం తెచ్చిన 'ధరణి' పోర్టల్ మీదికి రేవంత్ సర్కార్ ఒక పెద్ద విచారణ బృందం లుతోంది. ఈ పోర్టల్ మెయింటెనెన్స్ ఎట్లా నడిచింది, ఇందులో ఏమేం అక్రమాలు జరిగినా దానిపై కేబినెట్ అఫీషియల్‌గా ఓకే



చెప్పేసింది.గత కొన్ని ఏండ్లుగా ధరణి పోర్టల్‌లో ఉన్న లొసుగులు, దాన్ని వాడుకొని జరిగిన భూ కబ్జాలు, గొడవల లావాదేవీల మీద ఈ 'సిట్' టీం మస్తు లోతుగా ఇన్వెస్టిగేషన్ చేయనుంది.ఎవరెవరి భూములు అక్రమంగా వేరేటోళ్ల చేతుల్లోకి పోయాయి?..దీని వెనుక ఎవరెవరు ఉండి చక్రం తిప్పారు?

అనే కోణంలో అధికారులు పక్కా ఆధారాలు గుంజుకోనున్నారు. రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ లేటెస్ట్ డెసిషన్‌తో స్టేట్ పాలిటిక్స్‌లో మళ్లీ పొగలు రేగడం ఖాయంగా మారింది.

ఇంకా ఏమేం ముచ్చట్లు జరిగాయంటే: ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.సంగారెడ్డి ఏరియాలో ఉన్న సంస్థల కోసం భూములు కేటాయించే మేటర్‌కు కూడా ఓకే చెప్పారు.

# హరీశ్ అన్న జోలికొస్తే నల్లగొండల తిరుగనియ్యం ఖబర్దార్..!


### - ఎమ్మెల్యే ఐలయ్యకు దూసరి శ్రీనివాస్ దమ్కీ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 17:** అరె భాయ్.. ఇగ అసలు మ్యాటర్ లోకి వస్తే, పొలిటికల్ హీట్ మామూలుగా లేదు రచ్చ లేసిపోతుంది.. మాజీ మంత్రి హరీశ్ రావు అన్న పైన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేసిన కామెంట్స్ ఇప్పుడు హైదరాబాద్ గల్లీలల్ల పెద్ద దుమారమే లేపుతున్నయి. ఐలయ్య చేసిన వ్యాఖ్యలపై అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ లీడర్ దూసరి శ్రీనివాస్ గట్టిగనే రియాక్ట్ అయిండు. శుక్రవారం గోల్నాక క్యాంపు ఆఫీస్‌ల ప్రెస్ మీట్ పెట్టి ఐలయ్యకు మైండ్ బ్లాక్ అయ్యే రేంజ్‌లో వార్నింగ్ ఇచ్చిండు.ఈ మధ్యనే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఒక పెద్ద బాంబ్ పేల్చిండు. 'మిల్చి మిల్క్' కంపెనీల హరీశ్ రావు భార్య తన్నీరు శ్రీనిత కోట్ల రూపాయల ఇన్వెస్ట్‌మెంట్లు పెట్టిందని, అదంతా కాళేశ్వరం ప్రాజెక్టుల నొక్కేసిన అవినీతి పైసలే అంటూ సంచలన ఆరోపణలు చేశాయి. ఇగ ఈ ముచ్చట విన్నంక మన దూసరి శ్రీనివాస్ ఊరుకుంటడా.. ప్రెస్ మీట్ పెట్టి ఫుల్ ఫైర్ అయిండు. "ఏం మాట్లాడుతున్నావ్ ఐలయ్య.. నోరు అదుపులో పెట్టుకో.. ఇంకోసారి ఇట్లాంటి లూజ్ టాక్స్ మాట్లాడితే బాగుండదు" అంటూ క్లాస్ పీకిండు.



గోల్నాకలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దూసరి శ్రీనివాస్ గౌడ్

"హరీశ్ రావు అన్న రేంజ్ ఏంది.. నీ స్థాయి ఏంది.. ఆయన గురించి మాట్లాడే అర్హత కూడా నీకు లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలు గాని ఒక్కసారి కన్నెర్ర జేస్తే.. నల్లగొండల నువ్వు బయట తిరగడం కూడా కష్టమైతది చూస్కో.. ఖబడ్దార్!" అని గట్టిగనే దమ్కీ ఇచ్చిండు.




# రేషన్ కార్డు ఉన్నోళ్లకు అలర్ట్...

### ఈ నెల ఆఖరుకల్లా ఈ-కేవైసీ చేయకపోతే బియ్యం బంద్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17:** మన రాష్ట్ర రేషన్ కార్డులు ఉండి ప్రతి నెల సరుకులు తీసుకునేటోళ్లకు పౌర సరఫరాల శాఖ గట్టి వార్నింగ్ ఇచ్చింది. గవర్నమెంట్ ఫ్రీగా ఇస్తున్న రేషన్ సరుకులు కంటిన్యూగా రావాలంటే.. ఈ నెల 31 లోపల ఎట్టైనా సరే ఈ-కేవైసీ ప్రాసెస్ కంప్లీట్ చేసుకోవాలని లాస్ట్ డేట్ ఫిక్స్ చేసింది. రేషన్ కార్డుల పేరున్న ప్రతి ఒక్క సభ్యుడు ఖచ్చితంగా వాళ్ల బయోమెట్రిక్ వేయాల్సిందే. దీని కోసం లబ్ధిదారులు రూపాయి ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు, రూపాయి తీసుకోకుండా ఫ్రీగానే చేస్తారు. మీ రేషన్ కార్డు, ఇంట్లో వాళ్ల ఆధార్ కార్డులు పట్టుకొని మీ ఏరియాలో ఉంటే రేషన్ డీలర్ దగ్గరికి గానీ, లేదంటే పక్కనే ఉంటే 'మీ సేవ' సెంటర్‌కు గానీ పోయి వేలిముద్ర (బయోమెట్రిక్) లేదా కంటిపాప (ఐరిస్) స్కాన్ చేయించుకొని ఈ-కేవైసీ పక్కా చేసుకోవాలి. ఒకవేళ ఈ నెల 31 లోపు ఈ పని చెయ్యకపోతే ముందల ముచ్చట కష్టమైతది. గడువు దాటినాక ఈ-కేవైసీ లేని వాళ్లకు రేషన్ పంపిణీ నిలిపివేస్తామని అధికారులు సాఫ్ గా చెప్పేసింద్రు. గవర్నమెంట్ ఇచ్చే ఫ్రీ బియ్యం, వేరే సరుకులు ఆగిపోయి తిప్పలు పడాల్సి వస్తుంది. అందుకే ఆలస్యం చెయ్యకుండా జల్దీ పోయి పని కానిచ్చేయండి భాయ్!

# మందుబాబులకు కిక్ ఎక్కించే ముచ్చట..

### ఫుట్‌బాల్ ఫైనల్స్ కోసం తెల్లందాక బార్లు ఓపెన్!..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17:** మన హైదరాబాద్‌ల ఉండే ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు, అట్లనే వీకెండ్ వస్తే గుక్కెడు గొంతులో పోసుకునే మందుబాబులకు తెలంగాణ గవర్నమెంట్ గట్టి గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిఫా వరల్డ్ కప్ క్లైమాక్స్




మ్యాచ్‌ల కోసం అర్ధరాత్రి దాటినాక కూడా పెగ్గులు పోసుకోవడానికి స్పెషల్ పర్మిషన్ ఇచ్చింది. బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ రిక్వెస్ట్ చేయడంతోటి మన ఎక్సైజ్ శాఖ ఈ ముచ్చటైన ఆర్డర్ పాస్ చేసింది. టైమింగ్స్ ఎట్ల ఉన్నాయంటే:

రేపు 18 శనివారం రాత్రి థర్డ్ ప్లేస్ మ్యాచ్ కోసం జులై 19 తెల్లవారుజామున 4:30 గంటల వరకు బార్లు నడుస్తాయి. అసలైన ఫైనల్ మ్యాచ్ కోసం అర్ధరాత్రి దాటినక జులై 20 తెల్లవారుజామున 3:00 గంటల వరకు మందు దొరుకుతుంది. అయితే చిన్న కండిషన్ ఏందంటే..

ఈ వెసులుబాటు కేవలం మన హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని బార్లు, క్లబ్బులు, మైక్రోబ్రూవరీలకే వర్తిస్తది. ఇగ ఇంకేంది భాయ్.. ఒక చేతిల చైల్డ్ బీర్, ఇంకో చేతిల చికెన్ ముక్క పట్టుకొని, టీవీల మెస్సీనో, రొనాల్డోనో ఆడుతుంటే చూసి ఎంజాయ్ చెయ్యడమే! ఊపు మామూలుగా ఉండదు ఇగ!

# మార్కెట్‌లో భారీ జోష్..
## సెన్సెక్స్ 964 పాయింట్ల జంప్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:** ప్రైవేట్ బ్యాంకింగ్, ఐటీ, ఆటో షేర్లలో భారీ కొనుగోళ్లు నమోదవడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల శుక్రవారం లాభాలతో ముగిశాయి. ఉదయం నుంచి కొనుగోళ్ల జోరు కొనసాగడంతో సూచీలు రోజంతా గ్రీన్‌లోనే ట్రేడ్ అయ్యాయి. చివరకు సెన్సెక్స్ 964.58 పాయింట్లు ఎగబాకి 78,151.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 261.55 పాయింట్లు పెరిగి 24,334.30 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో ప్రైవేట్ బ్యాంకింగ్ షేర్లు రాణించాయి. నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీ 2.12 శాతం లాభపడింది. ఐటీ సూచీ 1.75 శాతం ఎగబాకింది. రియాల్టీ సూచీ 1.34 శాతం, ఆటో సూచీ 1.24 శాతం చొప్పున పెరిగాయి. ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల షేర్లు మాత్రం ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.నిఫ్టీ-50 సూచీలో టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు అత్యధికంగా లాభపడ్డ వాటిలో ఉన్నాయి. హిందాల్కో, డాక్టర్ రెడ్డీస్, విప్రో, సన్ ఫార్మా, అపోలో హాస్పిటల్స్ షేర్లు నష్టపోయాయి.



## ఉద్యోగులు, పెన్షనర్లకు
# గుడ్ న్యూస్...
### నగదు రహిత వైద్య సేవల ప్రారంభం..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌ఈహెచ్‌ఎస్ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, ఈహెచ్సీటీ ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో EHCT ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది.

# ఇద్దరు పిల్లలతో బావిలో దూకేసిన తల్లి
## - చెట్టుకొమ్మను పట్టుకొని వేలాడిన కుమారుడు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా వసంత (35) అనే మహిళ, తన ఇద్దరు పిల్లలతో కలిసి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలో తల్లి, కూతురు ప్రాణాలు కోల్పోగా కుమారుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఇద్దరు పిల్లలతో బావిలో దూకేసి : వికారాబాద్ జిల్లా యాలాల మండలానికి చెందిన సుధాకర్ కుటుంబం 12 ఏళ్ల క్రితం ఉపాధి కోసం రంగారెడ్డి జిల్లా కొత్తపల్లి గ్రామానికి వలస వచ్చింది. సుధాకర్, వసంత దంపతులు అక్కడే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి పదో తరగతి చదువుతున్న కూతురు నవ్య(15), ఆరో తరగతి చదువుతున్న కుమారుడు వేణు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే వసంత భర్త సుధాకర్?కు మద్యం సేవించే అలవాటు ఉంది. దీంతో తరచూ భార్య, భర్తల మధ్య గొడవలు జరిగేవి. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ గొడవతో తీవ్ర మనస్తాపం చెందిన భార్య వసంత రాత్రి సమయంలో ఇద్దరు పిల్లలను తీసుకుని సమీపంలోని వ్యవసాయ బావిలోకి దూకేసింది.బావిలో పడిన వెంటనే అప్రమత్తమైన కుమారుడు వేణు బావి లోపల చెట్టు కొమ్మలను గట్టిగా పట్టుకుని ప్రాణాలను కాపాడుకున్నాడు. అయితే నీట మునిగిన వసంత, ఆమె కూతురు నవ్య ప్రాణాలు విడిచారు. సుమారు అరగంట తర్వాత భార్య పిల్లలను వెతుక్కుంటూ అక్కడికి చేరుకున్న సుధాకర్‌కు చెట్టు కొమ్మను పట్టుకుని ప్రాణాపాయ స్థితిలో వేలాడుతున్న కుమారుడు కేకలు వేస్తూ కనిపించాడు. దీంతో అప్రమత్తమైన సుధాకర్? వెంటనే వేణును సురక్షితంగా బయటకు తీశాడు. భార్య, కూతురు నీటమునిగి ప్రాణాలు కోల్పోవడంతో, సుధాకర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు.



ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం కోసం చేవేళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# కేంద్ర మంత్రి బండి సంజయ్..
## తప్పిన పెను ప్రమాదం...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17:**

కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కాన్వాయ్‌కు సిరిసిల్ల జిల్లాలో స్వల్ప ప్రమాదం జరిగింది. కాన్వాయ్‌లోని వాహనాలు వరుసగా ఒకదానికొకటి ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని హరిదాస్ నగర్ గ్రామం నుంచి బండి సంజయ్ తన కాన్వాయ్‌తో గంభీరావుపేట కు వెళు ్తండగా ఈ ప్రమాదం సంభవించింది. ముందు వెళ్తున్న వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, వెనుక వస్తున్న కాన్వాయ్ కార్లు ఒకదానికొకటి వెనుక నుంచి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాద తీవ్రతకు కాన్వాయ్‌లోని వాహనాల ముందు, వెనుక భాగాలు స్వల్పంగా ధ్వంసమయ్యాయి. అయితే, అదృష్టవశాత్తూ బండి సంజయ్‌తో పాటు వాహనాల్లో ఉన్న నాయకులకు, భద్రతా సిబ్బందికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో తృటిలో పెద్ద ముప్పు తప్పినట్లయింది. ప్రమాదం జరిగిన వెంటనే అంతా ఒక్కాసారిగా పీల్చుకున్నారు. అనంతరం బండి సంజయ్ మరో వాహనంలో తన తదుపరి పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

# తొలి హైడ్రోజన్ రైలు..
## ప్రారంభించిన ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:** దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ప్రారంభమైంది. ప్రధాని మోదీ తన చేతుల మీదుగా పచ్చజెండా ఊపి ట్రైన్ ప్రారంభించారు. ఈ ఉదయం 11 గంటల సమయంలో హర్యానాలోని జింద్-సోనిపత్ మార్గంలో భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఎలాంటి కార్బన్




ఉద్గారాలను విడుదల చేయని ఈ ట్రైన్‌తో పర్యావరణానికి ఎంతో మేలు చేకూరనుంది. కేవలం రూ.5 నుండి ఈ రైలులో ఛార్జీలు ప్రారంభమవుతాయి. ఛార్జీలు కేవలం రూ. 5 నుండి ప్రారంభమై రూ. 25 వరకు ఉంటాయి. ఈ హైడ్రోజన్ రైలు ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణ అవకాశాన్ని అందించనుంది. దీని ప్రారంభ ఛార్జీ, అనేక రైల్వే స్టేషన్లలోని ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ ఛార్జీల కంటే కూడా తక్కువ. ఈ రైల్లో మొత్తం 10 కోచ్‌లు ఉంటాయి. జింద్- సోనిపత్ మధ్య దాదాపు 90 కిలోమీటర్ల దూరాన్ని రెండు గంటల్లోనే పూర్తి చేస్తుంది. ఈ రైలు మార్గంలో 11 చోట్ల ఆగుతుంది. రోజుకు సుమారు 2,600 మంది ప్రయాణికులను తీసుకెళ్లనుంది. దీనిని స్వదేశీ హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీని ఉపయోగించి అభివృద్ధి చేశారు. ఇది సాంప్రదాయ ఓవర్‌హెడ్ విద్యుత్ తీగలు లేకుండా నడుస్తుంది. కార్బన్ ఉద్గారాలను విడుదల చేసే డీజిల్ రైళ్లలా కాకుండా.. ఈ హైడ్రోజన్ రైలు కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తుంది. దీంతో పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు. ఈ రైలును నడపడానికి అవసరమైన గ్రీన్ హైడ్రోజన్‌ను జింద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్లాంట్ నుండి సరఫరా చేస్తారు. సురక్షితమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి ఈ ప్రాజెక్ట్‌లో అధునాతన భద్రతా ఫీచర్లు కూడా ఉన్నాయి.

### ప్రత్యేకతలు ఇవే..

విలాసవంతమైన సీట్లు ఉంటాయి. హైడ్రోజన్ లీక్ డిటెక్టర్లు, ఫ్లేమ్ డిటెక్షన్ సిస్టమ్‌లు, నిరంతర వెంటిలేషన్, ఆటోమేటెడ్ హైడ్రోజన్ షట్-ఆఫ్ మెకానిజమ్‌లు, లోకోమోటివ్ పైలట్‌ల కోసం రియల్-టైమ్ హెల్త్ మానిటరింగ్ వంటివి ఉన్నాయి. అత్యంత సౌకర్యవంతంగా ఇందులో ప్రయాణం చేయవచ్చు.

# ఉత్కంఠకు తెర.. 'బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు'కు హైకోర్టు అనుమతి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17:** తెలంగాణలో నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై పోరాటానికి సిద్ధమైన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి న్యాయస్థానంలో ఊరట లభించింది. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో శనివారం (జూలై 18) నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సదస్సు'కు తెలంగాణ హైకోర్టు అనుమతి మంజూరు చేసింది. శాంతిభద్రతల దృష్ట్యా తొలుత పోలీసులు ఈ సభకు అనుమతి నిరాకరించగా, బీఆర్ఎస్ నాయకులు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ




జరిపిన ధర్మాసనం.. కొన్ని షరతులతో కూడిన అనుమతులను ఇస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో రేపు సరూర్ నగర్ వేదికగా ఈ భారీ బహిరంగ సభ జరగడం ఖాయమైంది.

# సర్ ప్రక్రియ డిజిటలైజేషన్ 60 శాతం పూర్తి
### - సీఈవో సుదర్శన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17:** తెలంగాణలో ఇప్పటి వరకు ఎస్ఐఆర్ ప్రక్రియ డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్?చెరు నియోజకవర్గంలోని సుల్తాన్?పూర్, ఐలాపూర్, పటాన్?చెరులో ఎస్ఐఆర్ శిబిరాలను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి పరిశీలించారు. సర్ గడువు పొడిగింపు తేదీని దృష్టిలో ఉంచుకుని ప్రక్రియను కొనసాగించాలని బీఎల్వోలకు




ఈ సందర్భంగా సూచించారు. గ్రామాల్లో 80 శాతం, పట్టణ ప్రాంతాల్లో 50 శతాతం ఎస్ఐఆర్ పూర్తయిందని చెప్పారు. ఎన్యూమరేషన్ పత్రాలు అందని వారు సర్ ప్రక్రియ సూపర్ వైజర్లను అడిగి పత్రాలు తీసుకోవాలని చెప్పారు.



# బ్రిటన్ ప్రధానిగా
# ఆండీ బర్న్‌హామ్..
### సోమవారం బాధ్యతలు స్వీకరణ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:**
బ్రిటన్ అధికార లేబర్ పార్టీకి కొత్త నాయకుడిగా ఆండీ బర్న్‌హామ్ ఎన్నికయ్యారు. దీంతో ఆయన సోమవారం అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ 59వ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. లండన్‌లో నిర్వహించిన లేబర్ పార్టీ ప్రత్యేక సమావేశంలో పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్‌పర్సన్ షబానా మహ్మూద్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా షబానా మహ్మూద్ మాట్లాడుతూ.. "నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ ఒక్కరే ఉన్నారు. అందువల్ల ఈ ఎన్నికలో ఎలాంటి ఉత్కంఠ నెలకొనలేదు"అని వ్యాఖ్యానించారు. సోమవారం ఆండీ బర్న్‌హామ్ బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో రాజు చార్ల్స్-IIIను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానం అందుకోనున్నారు. అంతకుముందు ప్రస్తుత ప్రధాని కీర్ స్టార్మర్ తన రాజీనామాను అధికారికంగా రాజుకు సమర్పించనున్నారు. అనంతరం ఆండీ బర్న్‌హామ్ 10 డౌనింగ్ స్ట్రీట్‌లో ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు..
## రాజ్‌నాథ్ నివాసంలో మంత్రుల భేటీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:** డీలిమిటేషన్ , మహిళా రిజర్వేషన్ బిల్లులను మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. త్వరలో ప్రారంభంకానున్న వర్షాకాల సమావేశాల్లో ఆ రెండు బిల్లులను మళ్లీ ఉభయసభల్లో పెట్టాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో ఇయ్యాల జరిగిన భేటీలో ఈ అంశంపై చర్చ చేసినట్లు తెలిసింది. ఏప్రిల్‌లో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కానీ మూడో వంతు మెజారిటీ లేకపోవడంతో ఆ రెండు బిల్లులు వీగిపోయాయి. ఎన్డీఏ మంత్రులతో ఇవాళ రాజ్‌నాథ్ సింగ్ సమావేశం నిర్వహించారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు చెందిన వ్యూహాన్ని రచించినట్లు తెలిసింది. వివిధ రాజకీయ పార్టీల అంతరంగాన్ని తెలుసుకునేందుకు కొందరు మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్



విభజన ప్రక్రియను పూర్తి చేసేందుకు అనేక రాజకీయ పార్టీలతో ఏకాభిప్రాయం కోసం కేంద్రం ప్రయత్ని స్తున్నది. అన్ని రాష్ట్రాల్లోనూ 50 శాతం లోక్‌సభ సీట్లను పెంచే హామీతో కొత్త డీలిమిటేషన్ బిల్లును తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తుంది.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం..
### ఐదుగురు జైషే మహమ్మద్ టెర్రరిస్టులు అరెస్టు




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:** పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు ముష్కరులను గుజరాత్ ఏటీఎస్ అధికారులు అరెస్టు చేశారు. పటన్ జిల్లా సిద్ధపూర్ తాలూకా ఖడియాల్ గ్రామంలో వీరందరినీ అదుపులోకి తీసుకున్నారు. వారిని బిలాల్ అబిద్‌భాయ్ షేరా, మహ్మద్ అయూబ్ కడివాలా, మహ్మద్ పాలన్‌పురి, షఫియా రాయిస్ ముక్తి, మహ్మద్ హసన్ కర్దియాగా గుర్తించారు. నిందితులను మెహసానా జిల్లాలోని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆర్.ఎం భాటియా ముందు గుజరాత్ ఏటీఎస్ అధికారులు హాజరు పర్చారు. ఈ ఐదుగురిని జులై 24 వరకు గుజరాత్ ఏటీఎస్ కస్టడీకి ఆర్.ఎం భాటియా అప్పగించారు.

# పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో
# దేశానికి ఆర్బీఐ గవర్నర్ హెచ్చరిక

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధం తీవ్రం కావడంతో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా హెచ్చరికలు జారీ చేశారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం స్థిరంగా ఉన్నప్పటికీ.. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు దేశానికి సవాళ్లుగా మారే అవకాశం ఉందని సంజయ్ మల్హోత్రా వార్నింగ్ ఇచ్చారు. గురువారం ద్రవ్యోల్బణం, రూపాయి మారకపు విలువపై స్పందించిన ఆయన.. ప్రస్తుతం ద్రవ్యోల్బణం, రూపాయి రెండూ సాపేక్షంగా అనుకూల స్థితిలోనే ఉన్నాయని తెలిపారు. అయితే పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఘర్షణల ప్రభావాన్ని నిర్లక్ష్యం చేయలేమని అన్నారు.


ద్రవ్యోల్బణంపై మాట్లాడుతూ.. సరఫరా వ్యవస్థపై ఒత్తిళ్ల కారణంగా ద్రవ్యోల్బణం లక్ష్యాన్ని మించే అవకాశం ఉందని.. అయినప్పటికీ ప్రస్తుతం ద్రవ్యోల్బణ పరిస్థితి సాపేక్షంగా మంచి స్థితిలోనే ఉందని అభిప్రాయపడ్డారు. రూపాయి మారకపు విలువపై స్పందిస్తూ.. భారత కరెన్సీ కూడా ప్రస్తుతం స్థిరమైన స్థితిలో కొనసాగుతోందని తెలిపారు. అయితే



పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం, దానికి సంబంధించిన అనిశ్చితులు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశముందని హెచ్చరించారు. అంతర్జాతీయ పరిణామాలను ఆర్బీఐ నిరంతరం పర్యవేక్షిస్తోందని, అవసరమైన సమయంలో తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని గవర్నర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై నిలిచి ఉన్నప్పటికీ.. అంతర్జాతీయ పరిణామాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గవర్నర్ సూచించారు.

# తగ్గేది లేదంటున్న ఇరాన్.. మధ్యవర్తులు ఖతార్, పాక్‌లను వదలడం లేదు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:**
ఇరాన్ తన శత్రువులుగా భావిస్తున్న అమెరికా, ఇజ్రాయిల్‌లపై మాత్రమే కాకుండా, ఈ యుద్ధం ముగిసి శాంతి నెలకొల్పాలని భావిస్తున్న మధ్యవర్తి దేశాలపై కూడా దాడులు చేస్తోంది. దీంతో ఈ పరిణామం భవిష్యత్తులో ఇరాన్‌ను ఒంటరి చేసే ప్రమాదం ఏర్పడింది. ఖతార్, ఒమన్, పాకిస్తాన్‌లు ఇప్పుడు ఇరాన్ చర్యలకు మూల్యం చెల్లించుకుంటున్నాయి. ఖతార్‌పై ఇరాన్ క్షిపణుల్ని ప్రయోగిస్తోంది, సౌదీ విషయంలో పాకిస్తాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇస్తోంది. ఇక ఇరాన్ మిత్రదేశంగా ఉన్న ఒమన్ పాత్ర కూడా బలహీనపడుతోంది.గల్ఫ్ దేశాల్లో ఖతార్‌కు



చాలా ప్రాధాన్యత ఉంది. ఖతార్ ఇప్పటికే పలు అంతర్జాతీయ సమస్యల్లో మధ్యవర్తిత్వం చేసింది. ఆఫ్ఘాన్‌లో తాలిబాన్లతో ఒప్పందం, గాజా వార్ ముగియడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ఇరాన్ యుద్ధంలో కూడా మధ్యవర్తిగా వ్యవహరిస్తోంది. అమెరికా అతిపెద్ద సైనిక స్థావరం అల్ ఉదైద్ ఖతార్‌లోనే ఉంది. మరోవైపు, ఇరాన్‌తో కూడా మిత్ర సంబంధాన్ని కలిగి ఉంది. అయితే, యుద్ధం ప్రారంభమైన తర్వాత ఖతార్ లక్ష్యంగా ఇరాన్ చాలాసార్లు క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఎక్కువగా దాడికి గురైంది కూడా ఖతారే.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్ · చూసి ముర్వాలే · శుక్రవారం, జులై 17, 2026


## ముంబై సాఫ్ట్‌వేర్ పిల్ల ఆత్మహత్య.. శవాన్ని ఇంటికొచ్చి పెళ్లి చేసోక్కమన్న ఫ్యామిలీ!...



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:** సోషల్ మీడియా లవ్ స్టోరీలు నమ్మి మోసపోవద్దని పెద్దలు ఊరికే అనలేదు భాయ్. ఏపీ ప్రకాశం జిల్లాకు చెందిన అడ్డగళ్ల కీర్తి (24) ముంబైలో, ఆమె 8 ఏళ్ల ప్రియుడు పాపినేని సాయి ఖతార్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తున్నారు. పీక్స్‌లో నడిచిన వీరి లవ్ స్టోరీకి సాయి గాడు ట్విస్ట్ ఇచ్చిండు. కీర్తిని కాదని ఇంకో పిల్లతో పెళ్లి ఫిక్స్ చేసుకున్నాడు. ఎంత బతిమిలాడినా, పెద్ద మనుషుల పంచాయితీ పెట్టిన సాయి గాడు కీర్తిని పెళ్లి చేసుకున్న అస్సలు ఒప్పుకోలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన కీర్తి.. ఈ నెల 14న ముంబై హాస్టల్ రూమ్‌లో పేరెంట్స్, సాయికి కాన్ఫరెన్స్ కాల్ చేసి.. "నా చావుకు కారణం" అని చెప్తూ లైవ్‌లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ తర్వాత అసలు సాయి గాడు అప్పటికే ఖతార్‌కు జంప్ అయిపోయాడు. దీంతో కోపంతో ఊగిపోయిన కీర్తి పేరెంట్స్.. శవాన్ని ముంబై నుంచి నేరుగా ప్రకాశం జిల్లాలో ఉన్న సాయి ఇంటి ముందర పడేసిండ్రు! "చచ్చేటప్పుడు సాయే నా మొగుడు అని చెప్పింది.. కాబట్టి శవానికైనా సాయే తాళి కట్టాలి, అంత్యక్రియలు వాడే చేయాలి" అని భీష్మించుకుంటు న్నారు. లాస్ట్‌కు పోలీసులు, ఊరి పెద్దలు వచ్చి పంచాయితీ చేసి.. సాయి వచ్చే వరకు టైం పడుతుందని చెప్పి, సాయి బంధువుల చేత అంత్యక్రియలు జరిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పిచ్చెక్కిస్తూ.. ..నేహా శర్మ ఘాటు పరువాలు




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17:**
హాట్ బ్యూటీ నేహా శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఘాటు సొగసులతో రెచ్చిపోతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మధ్య తన అందాలను మొత్తం బయటపెడుతోంది. వయసు పెరుగుతున్నా సరే తన అందాలు ఏమాత్రం తగ్గలేదని ఎప్పటికప్పుడు నిరూపించుకుంటుంది ఈ భామ. తెలుగులో రామ్ చరణ్ సరసన చిరుత మూవీతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పెద్దగా సక్సెస్ అందుకోలేక తిరిగి బాలీవుడ్కు వెళ్ళిపోయింది.



## బాలయ్యకు అసలైన ఛాలెంజ్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17:** అందరి దృష్టి నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న చీదీఖ111 సినిమాపై పడింది. ఇటీవల వరుస సక్సెస్‌లతో తన మార్కెట్‌ను మరింత విస్తరించుకున్న బాలయ్యకు ఇప్పుడు మరోసారి అసలు పరీక్ష ఎదురుకానుంది. ఒకప్పుడు ఆయన సినిమాల బలం ప్రధానంగా బీ, సీ సెంటర్లలోనే ఎక్కువగా ఉండేదన్న అభిప్రాయం ఉండేది. కానీ గత కొన్నేళ్లలో పరిస్థితి పూర్తిగా మారింది. మల్టీప్లెక్స్ ఆడియన్స్‌లోనూ, ఫ్యామిలీ ఆడియన్స్‌లోనూ ఆయన సినిమాలపై ఆసక్తి పెరిగిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.



## సారా గుర్పాల్ సొగసుల జాతర


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17:**
పంజాబీ నటి మరియు గాయని అయిన సారా గుర్పాల్ తన ప్రత్యేకమైన శైలి, ఫ్యాషన్ మరియు సహజమైన అందానికి ప్రసిద్ధి చెందారు. ఆమె మోడలింగ్, మ్యూజిక్ వీడియోలు మరియు ట్రెడిషనల్ దుస్తుల్లో ఆకట్టుకునే ఫొటోషూట్లతో సోషల్ మీడియాలో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటారు.



## గ్రీకు అందాలతో సెగలు పుట్టిస్తున్న.. మలైకా అరోరా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17:** మలైకా అరోరాను చూస్తే అమ్మాయిలు సైతం కుళ్ళుకునేలా తన అందాలతో ఎప్పటికప్పుడు మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. వరుస సినిమాలు, నిత్యం షూటింగ్ లతో బిజీగా గడిపేస్తూ తమకంటూ సమయాన్ని కేటాయించుకోలేక సతమతమవుతున్న ఎంతోమంది సెలబ్రిటీలు.. కాస్త సమయం దొరికితే చాలు వెకేషన్‌కి వెళ్ళిపోవాలని చూస్తూ ఉంటారు.

ముఖ్యంగా మన ఇండియన్ సెలబ్రిటీలు ఎక్కువగా విదేశాలను ఎంచుకుంటూ.. తమ ట్రిప్‌లో భాగంగా నచ్చిన దేశానికి వెళ్ళిపోతూ ఎంజాయ్ చేస్తూ ఉంటారు.



## నుష్రత్ భరుచ్చా అందాల విందు..

### భామ స్పీడ్ మాములుగా లేదుగా..!


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17:**
హాట్ పోజులతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేస్తుంది బాలీవుడ్ ముద్దుగుమ్మ నుష్రత్ భరుచ్చా. ఒయ్యారాలు ఒలక బోస్తూ యూత్‌ను తెగ అట్రాక్ట్ చేస్తుంది. 'కల్ కిస్నే దేఖా' మూవీతో సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ తెగ సందడి చేస్తుంది.



## మొగుడి ప్లేబాయ్ వేషాలు..

### 70 మైళ్లు దాటి దాడి చేసి పట్టుకున్న భార్య.. నడిరోడ్డుపై బడితపూజ!..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:** మధ్యప్రదేశ్‌లోని రేవా సిటీలో ఒక రేంజ్ హై వోల్టేజ్ సినిమా డ్రామా నడిచింది భాయ్. 2025 జూలైలో పెళ్లైన కొన్ని రోజులకే ఒక కేటుగాడు పెళ్లాన్ని వదిలేసి, ఫోన్ నెంబర్ మార్చేసి గాయం అయిపోయింది. మొగుడి మీద డౌట్ వచ్చిన భార్య ఊరుకుంటుందా.. కంత్రీగాడి గుట్టు తేల్చడానికి స్వయంగా రంగంలోకి దిగింది. వాడు వేరే అమ్మాయిలతో చక్కర్లు కొట్టే 'ప్లేబాయ్' అని కనిపెట్టింది.లాస్ట్‌కు రేవాలోని ఒక హోటల్ రూమ్‌లో ఇంకో పిల్లతో దొరికిందని పక్కా ఇన్ఫర్మేషన్ తెచ్చుకుంది. ఇంకేముంది.. ఏకంగా 70 కిలోమీటర్లు ఫాలో అయి, హోటల్ రూమ్ తలుపు తట్టింది. డోర్ తీయడమే ఆలస్యం.. లోపల మొగుడు ఇంకో అమ్మాయితో ఉన్న సీన్ చూసి ఆమెకు పూనకం వచ్చేసింది! ఇద్దరినీ బూతుల పురాణంతో ముంచెత్తి, మొగుడి కాలర్ పట్టుకుని నడిరోడ్డుపైకి ఈడ్చుకొచ్చి బడితపూజ చేసింది.ట్విస్ట్ ఏంటంటే: లోపల దొరికిన రెండో పిల్ల కూడా బాధితులే.. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై.. తాను బ్రహ్మచారిని అని అబద్ధాలు చెప్పి, గుడిలో సింధూరం పెట్టి నమ్మించాడు ఈ కిలాడీ మొగుడు. లాస్ట్‌కు మ్యాటర్ పోలీస్ స్టేషన్‌కు చేరింది. అక్కడ ఆ మొగుడు.. "ఇందులో నా తప్పేం లేదు సార్.. నేను పొరపాటున దొరికిపోయా అంతే" అని కామెడీ డైలాగులు కొడుతుండు. ఈ హైడ్రామా వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ లేపుతున్నాయి!




## అమ్మాయి ప్యాకేజీ 11 లక్షలు..


### మొగుడి జీతం కోటి రూపాయలు కావాలె..!

### తిక్క కుదిర్చి లిస్ట్ లోంచి తీసేసిన మ్యాచ్ మేకర్!...

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17:** ఈ రోజుల్లో పెళ్లి సంబంధాలు చూడడం అంటే మామూలు తలనొప్పి కాదు భాయ్. ఆశలు ఉండొచ్చు కానీ, ఆకాశానికి నిచ్చెన వేస్తే ఎట్లా.. తాజాగా సోషల్ మీడియాలో ఒక మ్యాటర్ తెగ వైరల్ అవుతోంది. ఒక ప్రముఖ మ్యాచ్‌మేకర్ ఓయెంద్రిలా కపూర్ దగ్గరికి 28 ఏళ్ల ఒక బెంగాలీ బ్రాహ్మణ పిల్ల పెళ్లి సంబంధం వచ్చింది. మొదట్లో "అబ్బాయి మంచోడైతే చాలు సార్" అని సింపుల్‌గా చెప్పిన ఆ పిల్ల ఫ్యామిలీ.. తీరా సంబంధాలు చూపించడం స్టార్ట్ చేయగానే అసలు రంగు బయటపెట్టింది. ఈ అమ్మాయి సంపాదన సంవత్సరానికి 11 లక్షల రూపాయలు. కానీ, ఆమెకు కాబోయే మొగుడి జీతం మాత్రం ఖచ్చితంగా 1 కోటి రూపాయల కంటే ఎక్కువే ఉండాలంట.. పైగా వాడు పక్కా బెంగాలీ బ్రాహ్మణ్ అయి ఉండాలంటే కఠినమైన రూల్స్ పెట్టింది. కట్ చేస్తే అంత పెద్ద మొత్తంలో సంపాదించే అబ్బాయిలకు ఈ ప్రొఫైల్స్ పంపిస్తే.. "మా రేంజ్ ఏంది? ఈమె అంచనాలు ఏంటి?" అని అవతలి వాళ్లు అస్సలు ఇంట్రెస్ట్ చూపించలేదు. అమ్మాయి డిమాండ్లు మితిమీరిపోవడంతో విసిగిపోయిన మ్యాచ్‌మేకర్.. "నీ అవాస్తవిక డిమాండ్లకు దండం తల్లి" అంటూ ఆమె ప్రొఫైల్‌ను లిస్ట్ లోంచి డిలీట్ చేసి పడేసింది. ఈ ముచ్చటను ఇన్‌స్టాగ్రామ్‌లో పెడితే.. నెటిజన్లు "కోటి రూపాయలు సంపాదించేటోడు తెలివి లేనోడా.. నీకెందుకు వస్తాడు?" అంటూ కామెంట్ల రూపంలో ఓ రేంజ్ లో ట్రోల్ చేస్తున్నారు!

## విజయ్ దేవరకొండ మూవీకి బ్రేక్.. రూ.6 కోట్లు ఖర్చయ్యాక షాకింగ్ నిర్ణయం

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17:**
సినీ పరిశ్రమలో ఎంతో నమ్మకంతో సినిమాను ప్రారంభించినప్పటికీ, చిత్రీకరణలో కొంత భాగం పూర్తయ్యాక అవుట్‌పుట్ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రాజెక్టులను నిలిపివేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అలాంటి సంఘటనే విజయ్ దేవరకొండ కెరీర్‌లో కూడా చోటుచేసుకుంది. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. 2019లో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'డియర్ కామ్రేడ్' సినిమా విడుదలైంది. అయితే ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. అనంతరం ఆనంద్ అన్నామలై దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో 'హీరో' అనే టైటిల్‌తో స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ సినిమాను ప్రారంభించారు. ఇందులో విజయ్ ప్రొఫెషనల్ బైక్ రేసర్ పాత్రలో నటించాల్సి ఉంది. ఈ చిత్రంలో మాళవిక మోహనన్, శాలిని పాండే హీరోయిన్లుగా ఎంపికయ్యారు.



ఈ సినిమా ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతో పాటు, తొలి షెడ్యూల్‌ను సుమారు రూ.6 కోట్ల వ్యయంతో చిత్రీకరించారు. అయితే మొదటి షెడ్యూల్ అవుట్‌పుట్‌ను చూసిన తర్వాత విజయ్ దేవరకొండ పూర్తిగా సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. దీంతో స్క్రిప్ట్‌లో మార్పులు చేయాలని భావించినప్పటికీ, ఆ విషయంలో దర్శకుడు హీరో, నిర్మాతలను పూర్తిగా ఒప్పించలేకపోయాడని సమాచారం. తర్వాత ఈ సినిమా మళ్లీ ప్రారంభం కానుందని వార్తలు వచ్చినా, విజయ్ వరుస సినిమాలతో బిజీ కావడంతో ఈ ప్రాజెక్ట్ పూర్తిగా పక్కన పడిపోయింది. దీంతో విజయ్ దేవరకొండ – – మైత్రి మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో తెరకెక్కాల్సిన 'హీరో' సినిమా తొలి షెడ్యూల్ పూర్తైన తర్వాతే నిలిచిపోయింది. ప్రస్తుతం మాత్రం విజయ్ దేవరకొండ, మైత్రి మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో 'రణబాలి' చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396